## ముగిసిన మండలస్థాయి సిఎం కప్ క్రీడలు

**పుల్‌కల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడాపోటీలు గురువారంతో ఘనంగా ముగిసాయి. పుల్‌కల్ మండల క్రీడలు సింగూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, చౌటకూరు మండల పోటీలు సుల్తాన్‌పూర్ జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణాల్లో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ పోటీలు బాలురు, బాలికలకు వేరువేరుగా నిర్వహించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన జట్లకు బహుమతులు అందచేశారు. మండలస్థాయిలో ప్రతిభ చాటిన క్రీడా జట్లకు జిల్లాస్థాయితో తలపడేందుకు ఎంపిక చేస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు కృష్ణ, మన్నె కిరణ్‌కుమార్, ఎంపిఈవో శ్రీకాంత్, ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్, ఎంఈఓలు శంకర్, బాలయ్య, టిపిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గోపీకృష్ణ, శ్రీకాంత్‌గౌడ్, పీడీలు అరుణ, భద్రప్ప, త్రిశూల్ పీఈటీలు గాండ్ల రాజు, శ్రీకాంత్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు సందీప్‌గౌడ్, పావని, బసీర్ తదితరులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## మిన్‌పూర్‌లో ఉచిత పశు వైద్యశిబిరం

**పుల్‌కల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్‌పూర్‌లో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పశువైద్యశిబిరంలో పశువైద్య డాక్టర్ శివకుమర్ తనసిబ్బందితో కలిసి పశువులకు చికిత్సలు చేశారు. పశువులకు గర్భకోశ, సాధారణ చికిత్సలు, చూడి పరీక్షలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. 95శాతం వరకు ఆడ దూడలు పుట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో శాస్త్రవేత్తలు వీర్య మాలికలు, లింగ నిర్ధారణను కనుగొన్నట్లు డాక్టర్ గుర్తుచేశారు. రైతులు గోపాలమిత్రల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లేగ దూడలు పుట్టిన 10 రోజులకు, 5 మాసాలకు ఒకమారు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు తాగించాలని గోపాలమిత్ర పర్యవేక్షకులు అర్జునయ్య రైతులకు సూచించారు. నేటి లేగ దూడలే రేపటి పాడి పశువుల అని అర్జునయ్య గుర్తు చేశారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు డి.మాణిక్యం, ఆర్.శంకరయ్య, సిబ్బంది రాజు, ఆంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

-వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ సూచన



పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొడిచంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సిబ్బంది హాజరు పట్టికను, ఓపి రిజిస్టర్‌లను, మందుల స్టాక్‌రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. రోగులకు మెరుగైనవైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్‌ను ఆదేశించారు. విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి ఫోన్‌లో కలెక్టర్ వివరించారు.

## ఘనంగా గీతాజయంతి ఉత్సవాలు




మాట్లాడుతున్న పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహీపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ప్రపంచ సాహిత్యంలో దైవత్వం పొందిన తొలి ధార్మిక గ్రంథం భగవద్గీత అని, ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహీపాల్ రెడ్డి అన్నారు. గీతాజయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్‌కాలనీ శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో విద్యాభారతి పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, దామోదరరెడ్డి, కుమార్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యసేవలు అందరికీ అందించడమే లక్ష్యం




108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రోగుల సౌకర్యార్థం అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆరోగ్యసేవలు మెరుగుపరిచి ప్రతి ఒక్కరికి సేవలు అందించడమే ధ్యేయంగా తెలంగాణప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్యులను పెంచిందన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, ప్రజలసౌకర్యార్థం అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రాణాలు కాపాడేందుకు సంజీవని లాంటిది అంబులెన్స్ అన్నారు. సంగాయపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరురాక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, మిషన్ భగీరథ అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించి తనకు నివేదిక అందించాలని తెలిపారు. చెన్నాయిపల్లిలోని ప్రాథమికపాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారిపుస్తకాలను పరిశీలించారు. పిల్లలు కష్టపడి చదవాలని, ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారిణి అనిల, మండల వైద్యాధికారిణి సాయిసింధు, పట్టణ సర్పంచ్ మాజీ రాజిరెడ్డి, మాజీ ఎంపిపి బోయిన అరుణ, నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి, జీవన్, మేడి గణేష్, మోహన్ నాయక్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు బేడీలువేసే పాలన



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆడబిడ్డలపై ఆకృత్యాలు చేసే దుర్మార్గులపై చర్యలు లేవని, మత్తుపదార్థాల మాఫియాకు శిక్షలు ఉండవని భూకబ్జాలు చేసే కాంగ్రెస్ గద్దలపై కేసులు ఉండవని, రక్తాన్ని చెమటగా మార్చి బుక్కెడు బువ్వ పెట్టే అన్నదాత చేతికి సంకెళ్లు వేసే కాంగ్రెస్‌ప్రభుత్వం సిగ్గుపడాలని ఎమ్మెల్యే చింతప్రభాకర్ మండిపడ్డారు. జిల్లాకేంద్రమైన సంగారెడ్డిపట్టణంలోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లగచర్ల రైతు ఈర్యా నాయక్‌ను చికిత్సకొరకు సంకెళ్లు వేసి ఆసుపత్రికి తీసుకుపోవడం రాష్ట్రచరిత్రలో వీరి హయాంలోనే చోటుచేసుకుందని దుయ్యబట్టారు. మాజీసిడిసిచైర్మన్,తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..!

- పల్లె దవాఖానాల వైద్యుల విధులెక్కడా..? వారి జాడెక్కడా..?
- అధికారుల పర్యవేక్షణ లోపం..మండల ప్రజలకు శాపం..

**టేక్మాల్ డిసెంబరు 12 ,ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయాన్ని ఖర్చు చేస్తుంది. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ పేదల ఆరోగ్యాలకు కాపాడేందుకుగాకు అన్ని సౌకర్యాలకు సమకుర్చుతుంది. కోట్లాది రుపాయలను ఖర్చు చేస్తూ.. ఆసుపత్రులను నిర్మిస్తూ, వాటికి తగు సిబ్బందిని నియమిస్తూ, మందులను పంపిణీచేస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వలక్ష్యం నీరుగారిపోతుందన్న ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల్లో మార్పు కలగదా అని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు. టేక్మాల్ మండల ప్రభుత్వాసుపత్రి 24గంటలు ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో అప్పట్లోనఏర్పాటుచేశారు. టేక్మాల్ మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు డాక్లర్లు ఉండాల్సి ఉండగా, ఒక డాక్టర్ మాత్రమే విధులు నిర్వర్తిస్తూ అప్పుడప్పుడు మాత్రమే విధులు చేస్తుంటారు. మండలంలో 8పల్లె దవాఖానాలున్నాయి. అందులో 6(యంయల్‌హెచ్‌పిఓలు) వైద్యాధికారులున్నారు. వీరు పల్లెల్లోనఉండరు. ఎయన్‌యంలను సైతం రోజుకొకరు మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తూ వారి వారి విధులు మమ అనిపిస్తూ చుట్టంచూపుగా పల్లె దవాఖానాలు సందర్శిస్తున్నారు. దీంతో అటు పల్లె దవాఖానాల్లో ఖాళీ, పట్టణాల్లోన జాలీగా ఉండటంతో ఆయా ఆసుపత్రులకు నిర్లక్ష్యపు రోగం అంటుకుంది. రాత్రివేళల్లో వైద్యాధికారులు ఎవరూ ఉండకపోవడంతో నర్స్‌లకు మాత్రమే పరిమితమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.నఆసుపత్రిలో మెయింటెనెన్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు. డాక్టర్లు లేకపోవడంతో రోగులు నిరాశానిస్పృహాలకు లోనై వెనుదిరిగి వెళ్తున్నారు. ఉన్నా సిబ్బంది డాక్టర్ లేరని చెప్పడంతో రోగులు చాలామంది రాలేకపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలనునతుంగలో తొక్కి ఉద్యోగులు ఉదయం 11 గంటలకు ఆసుపత్రిలో, మధ్యాహ్నం 3 దాటితే ఇంట్లో అన్నట్లు ఇక్కడి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. విధులకు డుమ్మాలు కొట్టే అధికారుల భరతం పట్టేందుకుగాను ప్రభుత్వం బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టినా అది కాస్తా ఇచ్చిన నెలరోజుల్లోనే పనిచేయడం మానేసింది. విధులపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రత్యేకంగా పరిశీలించి చూస్తే ఇందులో కొందరు గత కొన్నేళ్ళుగా ఇక్కడే పాతుకుపోయి పెత్తనం చెలాయిస్తున్నారని తెల్సింది. ఇక్కడి ప్రజల నాడి వారికి దొరికిపోయి ఎవరు ఏమీ చేయలేరన్న ధీమాతో ప్రభుత్వ ఉద్యోగాన్ని పార్ట్‌టైం ఉద్యోగంగా మార్చేసుకున్నారు. అంతేకాకుండా ఇక్కడివారు పట్టణాల్లో వేరే సొంతవ్యాపారాలతో బిజీ అయి, పట్టణాలకే పరిమితం అవుతున్నారని పలు ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండలకేంద్రంలోనే ఇలా ఉంటే, పల్లె దవాఖానాల్లోనవారి విధులు గోవిందా అన్నట్లే ఉంది. పర్యవేక్షణ అధికారులు పల్లె దవాఖనాల వైద్యులు ఇచ్చే మత్తులో నిద్రిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాతో తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈవిషయాలు తెల్సిన జిల్లా వైద్యాధికారి సైతం చర్యలు తీసుకున్నది లేదు. అది ఏమిటో చూద్దాం అని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేసిన దఖలాలూ లేవు. అంతా జగన్నాటకమనే అనుకోవచ్చు. ఇకనైనా టేక్మాల్ ఆసుపత్రిపై కమ్ముకున్న నిర్లక్ష్యాన్ని తొలగించి ప్రజా ఆరోగ్యసేవలను అందించేందుకు గాను చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# అరగంట ముందే పరీక్షాకేంద్రాల గేట్లు మూసివేత

-జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

-అదనపు కలెక్టర్ నగేష్




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్‌వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ హుస్సేన్‌లతో కలిసి అదనపు కలెక్టర్ గ్రూప్-2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్‌రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ 783 గ్రూప్-2 పోస్టులకుగాను నాలుగు పేపర్ల వారీగా ఈనెల 15న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పేపర్-2 పరీక్ష, అలాగే 16న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్ష, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పేపర్-4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,855మంది అభ్యర్థులు 16 పరీక్షాకేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్ 11, నర్సాపూర్ 3, అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు 16మంది, డిపార్ట్మెంటల్ అధికారులు 16మంది, అబ్జర్వర్‌లు 16మంది, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 5మంది, బయోమెట్రిక్ అధికారులు 44మంది, ఐడెంటిఫికేషన్ అధికారులు 58మంది, ఐదురూట్లలో 5లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వందశాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్‌లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈనేపథ్యంలో పరీక్షాకేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్‌ఫోన్‌లను అనుమతించరాదన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్షాకేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్‌లను పకడ్బందీగా తగినజాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్షాకేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఇన్విజిలేటర్‌లతో సమావేశాలను ఏర్పాటుచేయాలని, సెంటర్‌లలో సిసి కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్‌టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీకార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్‌లలో మాత్రమే ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొనివెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి బిఎన్ఎస్ 160సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బంది ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 9908696575 టోల్‌ఫ్రీ నంబరులో సంప్రతించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈసమీక్ష సమావేశంలో టిజిపిఎస్సి రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్, డిపివో యాదయ్య, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పిడి ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ, పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఆర్‌బిఐ రిపోర్టు చెంపపెట్టు

-మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్‌కు ఆర్బీఐ రిపోర్టు ఒక చెంపపెట్టు లాంటిదని మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం సిద్ధిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కాంగ్రెస్‌ప్రభుత్వం అబద్ధాలను ప్రచారం చేసిందని, అయితే తెలంగాణ దివాలాతీసిన రాష్ట్రం కాదని, దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రం అని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదలచేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2024నివేదిక గణాంకాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు.

అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ అబద్ధాలనే ప్రచారంచేస్తూ కాలం గడుపుతుందని, నిజాన్ని అబద్ధంగా మార్చేందుకు ప్రయత్నంచేసినా నిజం దాగలేకపోయిందన్నారు. నిజం నిప్పులాంటిదని, కొంచెం ఆలస్యమైనా, అందరి కండ్లు తెరిపించిందన్నారు. తెలంగాణ దివాలా అయింది అనే కాంగ్రెస్ నాయకులకు ఈరిపోర్టు చెంపపెట్టు లాంటిదని వారిని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలో సంపద సృష్టించి దానిని రెట్టింపుచేయడం ఎలాగో దేశానికి తెలియజేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పదేళ్ల పాలనలో కెసిఆర్ అన్ని రంగాలను అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్‌బిఐ నివేదికచూస్తే అర్థమౌతుందన్నారు. తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రంకాదని ఇచ్చిన ఆర్బీఐ నివేదికకు కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ అప్పులకుప్ప అని ప్రచారంచేసిన నాయకులు రాష్ట్రప్రజలకు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారన్నారు.

గతడిసెంబరులో కాంగ్రెస్ విడుదలచేసిన శ్వేతపత్రం అబద్ధాల కరపత్రమని తేటతెల్ల మైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిన ఆస్తులను, సంపదలను,వాస్తవాలను కాంగ్రెస్ కావాలనే వెలుగు చూడనివ్వడంలేదన్నారు. ఆర్బీఐనివేదిక చూసైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానేసి అభివృద్ధితోపాటు ఎన్నికల సమయంలో రాష్ట్రప్రజలకు ఇచ్చినహామీని అమలుచేయడంపై దృష్టి సారించాలన్నారు. ఆర్బీఐ ఇచ్చిననివేదికలో పదేళ్ళ ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామి మెదక్ నియోజకవర్గం

-ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు

-జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం

-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**సంగారెడ్డిబ్యూరో డిసెంబరు 12, ప్రభాతవార్త:**

మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మెదక్ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్‌లను ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లిలోని జిల్లా అటవీశాఖాధికారుల క్వార్టర్స్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్యసేవలు అందాలన్నారు. చిన్నశంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈప్రాంత ప్రజలకు అందుబాటులోకిరావడం శుభపరిణామం అని అన్నారు. అవుసులపల్లిలో 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వనసంరక్షణ నివాస గృహాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రారంభించారు. వారి పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ ఎంజోజి, అధికారులు పాల్గొన్నారు.



అటవీశాఖాధికారుల క్వార్టర్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## ఆశాల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆశా వర్కర్‌ల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు ఎమ్మెల్యే రోహిత్‌రావును కోరారు. గురువారం చిన్నశంకరంపేట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించిన తరువాత ఆశావర్కర్‌లు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

## ఇందిరమ్మ ఇళ్ళసర్వేలో నిర్లక్ష్యం వద్దు

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు12, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ళసర్వే విషయంలో సర్వే అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని మున్సిపల్‌కమిషనర్ ఆశ్రితకుమార్ అన్నారు. పట్టణంలోని 37వవార్డులో జరుగుతున్న ఇళ్ళసర్వేతీరును మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. అధికారులతో కొన్ని ఇళ్ళుతిరిగి స్వయంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులనుఆదేశించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బాల్‌లక్ష్మీఆనంద్,వార్డుఆఫీసర్ శ్రీకాంత్ ఉన్నారు.

## బాచేపల్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు

**నిజాంపేట్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆర్బిఎస్ వైద్య సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో విద్యను అర్జిస్తున్న 65మంది విద్యార్థులకు డాక్టర్సుధారాణి, ఫార్మసిస్టు మధుకర్, ఏఎన్ఎం స్వప్నలు రక్త హీనత, హిమోగ్లోబిన్ వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు ఉచితంగా మందులను సరఫరా చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

**నిజాంపేట్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగాని కుంట తండా పంచాయితీ పరిధిలోని సేకలికుంట తండాకు చెందిన బాబుసింగ్ అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్కుమార్ శెట్కార్ మెరగైన చికిత్స అందుకునేందుకు 2 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందచేశారు. ఈ సందర్భంగా నగేష్కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్గౌడ్, మండలఎస్టీసెల్ అధ్యక్షులుశ్రీను పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సమావేశం

**కంది, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఆయా పార్టీల ప్రతినిధులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి కాంగ్రెస్ నాయకులుమోతీలాల్, భారతీయజనతాపార్టీనాయకులు సదానందచారి, సిపిఐ నాయకులు ఖాజా, బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్రెడ్డి, భాస్కర్రెడ్డిలు హాజరు కాగా ఎంపిడిఓ శ్రీనివాస్ పలు విషయాలపై నాయకులతో చర్చించారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజమే



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న నగేష్ శెట్కార్

**పాపన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపోటములు సహజమే అని మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ అన్నారు. మూడు రోజుల పాటు కొనసాగిని సిఎం కప్ క్రీడా పోటీల ముగింపు సమావేశానికి హెచ్ఎం మహేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల స్థాయి సిఎం కప్ పోటీల్లో (వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో) 70 టీంలు పాల్గొన్నాయన్నారు. ముగింపు రోజు జరిగిన ఖో-ఖో పోటీల మహిళల విభాగంలో మిన్పూర్ పంచాయితీ మొదటి స్థానాన్ని కుర్తివాడ రెండవ స్థానాన్ని దక్కించుకుందన్నారు. పురుషుల విభాగంలో కుర్తివాడ మొదటి స్థానంలో, కొత్తపల్లి రెండ స్థానంలో నిలిచిందన్నారు. క్రీడల్లో గెలుపొందిన టీంలకు ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పీడీలు నరేష్కుమార్, రమేష్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్, రూపేందర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిఎం క్రీడా పోటీలు



క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న హెచ్ఎం మహేశ్వర్

**కొల్చారం, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. చివరి రోజు వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్లో కొల్చారం జట్టు మొదటి స్థానంలో నిలువగా, రాంపూర్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. వీరిని ఎంపీడీవో కృష్ణవేణి, మండల విద్యాధికారి సత్యనారాయణరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీధర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

### -పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



పూజలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కృష్ణారావు,

**రామచంద్రాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగవైభవంగానిర్వహించారు. పూజాకార్యక్రమానికి అయ్యప్ప స్వాములు పెద్దసంఖ్యలోచేరుకుని భక్తి శ్రద్దలతోపడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జికాట శ్రీనివాస్గౌడ్లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రహదారి పనులపై నిర్లక్ష్యం ఎందుకు?

### ప్రజల ఇబ్బందులు మంత్రికి పట్టింపులేదా

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్టౌన్, డిసెంబరు12, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికారప్రతినిధిఅయిలేనిమల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు .గురువారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ జాతీయ రహదా పనులను గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 15రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసి నెలలు గడుస్తున్నాసంబందిత కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డుపనుల నేపధ్యంలో వాహణ దారులు ప్రమాదాలకు గురవడంతో పాటు దుమ్ము, దూళి కంకరతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజల ఇబ్బందులు మంత్రికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో మంత్రి వెంటనే స్పందించి పనుల్లో వేగం పెంచేవిధంగా కృషి చేయాలన్నారు.

# పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల పంపిణీ

**నర్సాపూర్ డిసెంబర్ 12. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల లో, కౌడిపల్లి మండల కేంద్రంలో గత మూడురోజులుగా జరుగుతున్న సీఎం.కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి ల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు కుంగి పోకుండా ఉండాలన్నారు. గ్రామీణ క్రీడల్లో యువకుల ఎంతో ఆసక్తిగా ఆడి బహుముతులు గెలుచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి తో పాటు నర్సాపూర్ మున్సిఫలన వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఆర్డీఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ మధులత , మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, పార్టీ, దలావత్ రాజు, కల్లూరి హరి కృష్ణ, దుర్గా రెడ్డి, నాయికోటి లక్ష్మికాంతం, సంతోష్ గౌడ్ ,రాజు



పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, జిల్లా గ్రంథాయాల చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి తదితరులు

,సామ్యా నాయక్, రవికుమార్, విఠల్గుప్త, ఆనంద్ రావు, కృష్ణా గౌడ్, సలీం, సైఫ్ ,సాయి గౌడ్, సాకేత్ గౌడ్ ,సమీర్, తదితరులు పాల్గొన్నారు

## మండల ఎంఈఓగా బాలయ్య



ఎంఈఓ బాలయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**చౌటకూరు, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల విద్యాధికారిఆ బి బాలయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన జి కృష్ణారెడ్డి పదవీ విరమణ పొందడంతో మండలంలోని సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలయ్యకు ఎంఈఓగా బాధ్యతలు అప్పగించారు. ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన బాలయ్యను టీపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గాజుల సుభాష్బాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపీకృష్ణ, శ్రీకాంత్గౌడ్లు శాలువాతో సత్కరించారు.

## లక్ష్మీనారాయణకు 20వేల జరిమాన వార్త ప్రభావం

**హత్నూర, డిసెంబరు 12, ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యక్తికి అధికారులు గురువారం 20వేల రూపాయల జరిమాన విధించారు. మండల పరిధిలోని గుండ్ల మాచునూరు గ్రామంలో అక్రమంగా ఇసుకు రవాణా అవతున్నట్లు ఈ నల 10వ తారీఖున ప్రభాతవార్త ఇసుకు అక్రమ రవాణ-చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు శీర్షికతో కథనాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న నిర్వాహకులు లక్ష్మీ నారాయణపై 20వేల రూపాయల జరిమాన విధించినట్లు ఇంచార్జి తహసీల్దార్ దావూద్ ఆహ్మద్ తెలిపారు.

## మండల స్థాయి క్రీడాకారులకు బహుమతులు



సిఎం కప్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**మునిపల్లి, డిసెంబరు 12,** ప్రభాతవార్త: మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు గురువారంతో ఘనంగా ముగిసాయి. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాజట్లకు బహమతులను అందచేశారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మంతూరి సుధాకర్, నాయకులు పిల్లోడి సతీష్ కుమార్, ఖయ్యుమ్, సాగర్పాటిల్, రేగోటి నరేష్కుమార్, చీలపల్లివీరన్న, ఎంపిడిఓ హరినందన్రావు, ఎంఈఓ భీమ్సింగ్, పర్యవేక్షకులు రామలింగం, పిడిలు మన్సూర్ ఆహ్మద్, కరుణాకర్రెడ్డి, గీత సురేందర్, సుధాకర్రెడ్డిలు పాల్గొన్నారు.

## బోరు మోటారును ప్రారంభించినచైర్మన్



సింగితం పిహెచ్సిలో బోరు మోటారును ప్రారంభిస్తున్న చైర్మన్ అంజయ్య

**రాయికోడ్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగితం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన బోరు మోటారును జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజల సౌకర్యార్థం బోరునుఏర్పాటు చేయడం జరిగిందని అంజయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి అనిల్, నాయకులు రఫిక్, శంకరయ్య స్వామి, శాదుల్, రాహుల్, శ్రీనివాస్, రాజు, సద్దాం, ఖదీర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## నగదు, సెల్ఫోన్లు, సైకిల్ మోటార్ల స్వాధీనం



పేకాట రాయళ్లను అదుపులోకి ..

**చిన్నకోడూరు, డిసెంబరు12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ శివారులో కొంత మంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతుండగా చిన్నకోడూరు, టాస్క్ఫోర్స్ పోలీసులు గురువారం దాడి చేసి 6 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ. 3,744, 6 సెల్ఫోన్లు, 2, మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ స్కూల్లో దివ్యాంగుల దినోత్సవం



మోడల్ స్కూల్లో ప్రపంచ దివ్యాగుల దినోత్సవం దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 12. ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని మాడల్ స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ లలిత కుమారి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాల గురించి వివరించారు. సిఎం కప్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తేనవతి, ఎంపిడిఓ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్రావు పాటిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సింలు, రబ్బానీ, మోడల్ స్కూల్ పీడీ షారుబాయ్, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్రెడ్డి, రాజేందర్ సింగ్, డాక్టర్ విష్ణువర్ధన్, పంచాయితీ కార్యదర్శి సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్త కళ, వృత్తి నైపుణ్యం పై విద్యార్థులకు అవగాహన





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు తదితరులు

**నర్సాపూర్ డిసెంబర్ 12. ప్రభాతవార్త.** నర్సాపూర్ లోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో గురువారం హస్త కళ, వృత్తి నైపుణ్యం (ఆర్ట్స్ అండ్క్రాఫ్ట్స్) పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ గవర్నమెంట్ హ్యాండిక్యాఫ్డ్ హైద్రాబాద్ నుండి ప్రతినిధులు అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల, డెవలప్మెంట్ కమిషనర్ చంచల్ పాల్, ఆర్టిస్ట్ అరుణ, హరివర్క్ సరిత, ఎంబ్రాయిడరీ స్వప్న, భాషా మియా తదితరులు పాల్గొని నర్సాపూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేగాక ఇందులో భాగంగా కుట్లు ,పెయింటింగ్, చెక్కమిషన్ ద్వారాబొమ్మలు తయారీ విదానం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలోచక్కగాచేసి చూపించారు. అంతేగాక అవగాహన కల్గించారు. ఈ మేరకు ఆర్ట్స్ పై ఆసక్తిని కలిగి ఉండాలని వారు సూచించారు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ప్రదీప్, పాఠశాల ప్రిన్సిపల్రేఖ, సిబ్బందిరామచందర్, సబిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

### రద్దు కోసం కార్మిక వర్గం పోరాడాలి

**పటాన్చెరు, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు పెట్టుబడిదారుల కోసమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణం లోని ఐలాభవన్ లో సీపీఎం రాష్ట్ర 4వ మహాసభల పురస్కరించుకొని" లేబర్ కోడులు కార్మిక వర్గ కర్తవ్యం" మన అంశం పైన జరిగిన సెమినార్ లో ముఖ్యఅతిథిగా భూపాల్ మాట్లాడుతూ కార్మిక చట్టాలన్నిటిని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తేవడం పరిశ్రమల యజమానుల కోసమేని ఆయన ఆరోపించారు. పెట్టుబడి దారుల రక్షణ కోసమే మోడీ ప్రభుత్వం ఈ కోడ్ లు తెచ్చిందని వీటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ లు రద్దు కోసం కార్మికులు ఐక్య పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోరాడితేనే ఏదైనా సాధ్యమైతదన్నారు. లేబర్ కోడ్ లను తెచ్చే ముందు ఏ ఒక్క కార్మిక సంఘంతో గానీ కార్మిక సంఘాల నాయకులుతో చర్చించలేదని ఆయన అన్నారు, లేబర్ కోడ్ లు కార్మికుల కోసం మాత్రం కాదని చెప్పారు. భవిష్యత్తులో కార్మికులు అడిగే శక్తి కోల్పోతారని, పరిశ్రమలను ఎప్పుడైనా మూసుకోవచ్చని కార్మికులను ఇష్టానుసారంగా తొలగించవచ్చని, కార్మిక హక్కులపై ఎటువంటి పర్యవేక్షణ చేసే అధికారులు సిబ్బంది ఉండరని ఆయన అన్నారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ ,సంక్షేమ పథకాలు కూడా నీరు కరుస్తారని విమర్శించారు. సమ్మె విషయంలో కూడా నోటీసు 60 రోజుల ముందు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. లేబర్ కోడ్ లు తేవడం ద్వారా పరిశ్రమలను ఎప్పుడైనా మూసుకోవచ్చని, ఈ పరిణామం వస్తే కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని పేర్కొన్నారు. కనీస వేతనం రోజుకు 174 ఉండాలని మోడీ ప్రతిపాదించారని





మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

అన్నారు. లేబర్ కోడ్ లు తిప్పి కొడితేనే కార్మిక వర్గానికి భవిష్యత్తు అన్నారు. కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా ఐక్యమై పోరాడి విజయం సాధించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పై పోరాడితేనే సమస్యలు పరిష్కారమైతయని చెప్పారు. రైతంగం పోరాటం స్ఫూర్తితో కార్మికులు లేబర్ కోడ్ ల పై ఉద్ధమిం చాలని ఆయన ఈ సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిపిఎం మహాసభల ఆహ్వాన సన్నఫు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కే రాజయ్య, సిపిఎం నాయకులు పాండురంగారెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, శాంత కుమార్, అనంత రావు, వాజిద్ అలీ, సంతోష్ కుమార్ గౌడ్, శ్రీకాంత్, మనోహర్, మురళి, శేషగిరి, శ్రీధర్ ,తిరుపతి, హరినాథ్, సురేష్, రామకృష్ణ, రాఘవేంద్ర , మల్లేష్, బంగారు రాజులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్లో ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు



సిర్గాపూర్లో కొలువున్నమల్లన్నఆలయంలోజాతరఉత్సవాలు

**సిర్గాపూర్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్లో కొలువున్నమల్లన్నఆలయంలోజాతరఉత్సవాలుఘనంగా కొనసాగు తున్నాయి. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో కొలువున్న విగ్రహాలకు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం మైలాబోనం కార్యక్రమాన్ని స్థానిక గల్ల కురుమ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో స్వామివారిని శోభాయాత్ర నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులుఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

## సినీ నటుడు మోహన్బాబుపై చర్యలు తీసుకోవాలి



డిప్యూటీ తహశీల్దార్కు మెమోరాండం అందజేస్తున్న జర్నలిస్టులు

**కంగ్టి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** సీనినటుడు మోహన్బాబుపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కంగ్టి మండల జర్నలిస్టులు కంగ్టి తహశీల్దార్ , పోలీసుస్టేషన్లో వినతి పత్రాన్ని అందజేశారు. కంగ్టి మండల కేంద్రంలో సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన నిరసన ర్యాలీ, నిర్వహించి అధికారులకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సినీ నటుడు అయినా మంచు మోహన్బాబు న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన టీవీ 9 మిడియ మిత్రులపై దాడి చేయడం తగదని వారన్నారు. సరస్వసభ్య సమాజంలో సెలబ్రేటిగా కొనసాగుతున్న మంచు కుటుంబం న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మిడియా మిత్రునిపై దాడికి తలపడటం హేయమైన చర్య అని అన్నారు. ఇకపై జర్నలిస్టు మిత్రులపై దాడికి వారిపై కఠిన తరమైన కేసులు నమోదుచేసి శిక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలోరాంరెడ్డి, ప్రవీన్, సుదర్శన్రావు, రమేష్, సంతోష్, విజయ్, సంగ్రామ్, సల్మాన్, మారుతి, రుస్తుం, జలీల్, సాయిలు, సేక్జలీల్, ఉదయ్కుమార్ పాల్గొన్నారు.

## కమిటీ కార్యవర్గాన్ని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్లను సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్రూరల్, డిసెంబరు12, ప్రభాతవార్త:** హుస్నాబాద్ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం ఇటీవల బాద్యతలు స్వీకరించిన నేపధ్యంలో మార్కెట్ కమిటి చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు తేరాల మారుతి, తనుకు ఆంజనేయులులను గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైదంశెట్టి వీరన్న, పెరుమండ్లనర్సాగౌడ్లుశాలువాలతోసత్కరించి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్నాయకులు ఉన్నారు.

## బిజెపి గ్రామశాఖ అధ్యక్షునిగా సంజీవరెడ్డి



నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, డిసెంబరు12, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ నందారం గ్రామశాఖ అధ్యక్షునిగా కరివేద సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా నియమిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్రెడ్డి ఉత్తర్వూలు జారీ చేశారు. గురువారం రోజున గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా నియమించినట్లు వివరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సంజీవరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీమండల సహాయ కార్యదర్శి, రవికుమార్, మండల కార్యదర్శి రాకేష్రెడ్డి, మాజీ సర్పంచ్ లింగాల ఎల్లయ్య ,నాయకులు లింగాయ యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## వివాహానికి పుస్తె ,మెట్టెలు వితరణ



పుస్తే ,మెట్టెలు పంపిణీ చేస్తున్న బ్రహ్మం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** తల్లితండ్రులు లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు 38వ వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం. గురువారం రోజున పట్టణంలోని 19వ వార్డు అంబేద్కర్ నగర్కు చెందిన దావుల కిష్టవ్వమల్లేశం దంపతులు గతంలో మరణించారని వారి వివాహం గురువారం జరుగుతుందని బిఆర్ఎస్వి మాజీ అధ్యక్షులు పెర్క బాబు ద్వార తెలుసుకున్న కౌన్సిలర్ బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ స్వప్నలు వారి వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. మంచి మనస్సుతో ఆడబిడ్డ వివాహానికి సహాయం అందిచిన కౌన్సిలర్ బ్రహ్మంకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తె మట్టెలు అందించిన వారిలో నల్లబాబు, నల్లకవిత, గోవింద రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి వార్షికోత్సవం పూజలు

**పావన్నపేట, డిసెంబరు12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని అయ్యప్పస్వామి ఆలయ 4వ వార్షికోత్సవాన్ని గురువారం అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో ఉదయం గురుస్వామి కృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిష్టనియమాలతో నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గణపతి పూజ, చండీ హోమం, శ్రీరాభిషేకం, పడిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కందిపల్లి గ్రామానికి చెందిన కొత్త విశాంత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నప్రసాదం కొనసాగింది.

## ఉత్సవాలకు ముస్తాబైన దత్తగిరి ఆశ్రమం



జయంతి ఉత్సవాలకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన దత్తగిరి ఆశ్రమం

**ఝరాసంగం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** దత్త క్షేత్రాల్లో రాష్ట్రంలోనే ప్రసిద్ధిచెందిన మండలపరిధిలోని బర్దీపూర్‌లోని శ్రీదత్తగిరి ఆశ్రమం దత్త జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 15న దత్తజయంతి వేడుకలను పురస్కరించుకుని ఆశ్రమ పరిసరాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఈనెల 13,14,15వ తారీఖులలో ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్యశిఖామణి అవదూత గిరి మహారాజ్ (అప్పగారు) పర్యవేక్షణలో 21 యజ్ఞగుండాల్లో శ్రీదత్తయజ్ఞాలు, లోకకళ్యాణార్థం శ్రీచండీహోమాలు, మూడురోజుల పాటు నిర్వహించనున్నట్లు అప్పగారు పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలకు సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు, ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మీర్జాపూర్ విద్యార్థినికి జిల్లాస్థాయిలో బహుమానం




రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థినికి బహుమతి అందచేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలో సైన్స్ సెంటర్‌లో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణితప్రతిభ పరీక్షల్లో మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని సాదియా నౌషీన్ 50 మార్కులకు గాను 36 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో రెండవస్థానంలో నిలిచింది. జిల్లాలో రెండవస్థానం దక్కించుకున్న సాదియా నౌషీన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి బహుమతిని అందచేశారు.

## భక్తులను ఆశీర్వదించిన మాధవానందస్వామి



భక్తులకు ప్రవచనాలు చేస్తున్న మాధవానందస్వామి

**పాపన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండలపరిధిలోని నాగుసానిపల్లి గ్రామంలో భక్తులచే నిత్యపూజలు అందుకుంటున్న శ్రీఉమా కేదారేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రీశ్రీశ్యామ్ మాధవానందస్వామి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతిమాసం నిర్వహించే పూజాకార్యక్రమాల్లో మాధవానందస్వామి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా మాధవానందస్వామి భక్తులకు ప్రవచనాలు చేశారు. భగవంతుడికి మించిన దైవం మరొకటి లేదన్నారు. ప్రతి వ్యక్తి నిత్య ఆధ్యాత్మికచింతనలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న సేట్, ఎర్రం రవీందర్‌సేట్, భూమయ్య సేట్, భూషణం సేట్, శ్రీనివాస్, మహేందర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది



విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా తుంగలో తొక్కిందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన లో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని ఆయన ఇచ్చినహామీలు నెరవేర్చలేదని అన్నారు. పింఛన్లు 4000 పెంచలేదు, రైతు భరోసా ఇవ్వలేదు, కళ్యాణ లక్ష్మిలో తులంబంగారం ఎక్కడ, గృహలక్ష్మిపథకంలో ఏ మహిళలకు 500 ఇచ్చారా, ఉచిత కరెంటు ఎక్కడ ఎవరికిచ్చారనీ అన్నారు. ముఖ్యంగా2 లక్షల రుణమాఫీ అందరి రైతులకు చేస్తానని కేవలం 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకున్నా అమలు చేయకున్నా ఏడాదిపాలన సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుభరోసా సంక్రాంతి తర్వాత ఇస్తామని చెప్పగా ఒకవేళ ఇవ్వనిపక్షంలో బిఆర్ఎస్‌పార్టీ రైతులపక్షాన పోరాడుతుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్,రింగుల ప్రసాద్,సూరారం నర్సింలు, కల్లూరి హరి కృష్ణ , రమణాగౌడ్,గుంజరి ప్రవీణ్, మహ్మద్, అందూరి గణేశ్, తొంట వినయ్, నాయకుల తదితరులుపాల్గొన్నారు.

## ముగిసిన మండలస్థాయి సిఎం కప్ పోటీలు

**అల్లాదుర్గం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్ పోటీలు ముగిసినట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అథ్లెటిక్స్ క్రీడలను మూడురోజుల పాటు నిర్వహించామన్నారు. వాలీబాల్ బాలురపోటీలో గడిపెద్దాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రథమ స్థానంలో నిలువగా, వాలీబాల్ పోటీల్లో అల్లాదుర్గం విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారన్నారు. కబడ్డీ పోటీల్లో గడిపెద్దాపూర్ పాఠశాల ప్రథమ స్థానంలో ఉండగా మహిళల కబడ్డీ పోటీల్లో చేవెళ్ల విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారన్నారు. బాలికల విభాగంలో ముస్లాపూర్ విద్యార్థినులు ప్రథమంలో ఉన్నారన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల పిడిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ఆర్.సిరి సౌజన్య

**నర్సాపూర్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఆర్.సిరిసౌజన్య పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ కోర్టులో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తి ఆర్.సిరిసౌజన్య మాట్లాడుతూ మండల్ లీగల్‌సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 14న నర్సాపూర్‌లోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో రాష్ట్ర న్యాయ సేవ అధికారసంస్థ ఆదేశాలమేరకు మెదక్ జిల్లా న్యాయ సేవాధికారసంస్థ సౌజన్యంతో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వ హించబడుతుందని తెలిపారు. ఈలోక్‌అదాలత్‌లో రాజీ చేయదగ్గ పోలీస్‌కేసులు, భార్యాభర్తల వివాదాలు, ఎక్సైజ్‌కేసులు, బ్యాంక్‌కేసులు తదితర కేసులు రాజీచేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్నచిన్న తగాదాలు పడి కేసులు నమోదుచేసుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ విలువైనసమయాన్ని వృథా చేసుకోకుండా కోర్టులో ఉన్న కేసులను రాజీచేసుకోవాలని న్యాయమూర్తి ఆర్.సిరిసౌజన్య అన్నారు. పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.




నర్సాపూర్‌లోని కోర్టులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆర్.సిరి సౌజన్య

# ఏం ఉద్ధరించారని విజయోత్సవాలు చేశారు..?

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో గల సమీకృత బాలుర వసతిగృహాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు గురువారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా హాస్టల్‌లో ఉన్న సమస్యలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో మెనూ పాటిస్తున్నారా..సరైన భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పలుసమస్యలను హరీశ్‌రావు దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెస్ చార్జీలురాక అప్పులతో హాస్టల్స్ నడుపుతున్నామని హరీశ్‌రావు ఎదుట వార్డెన్లు ఆవేదన వ్యక్తంచేశారు. మెస్ చార్జీలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ట్యూటర్స్ వేతనాలురాక 6నెలలు అవుతుందన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ ఏం ఉద్ధరించావు అని విజయోత్సవాలు చేశారని ప్రశ్నించారు. ఎస్సీ హాస్టల్స్‌ను గ్రీన్‌ఛానల్ పెట్టామని సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటిసిఎం భట్టి విక్రమార్క గొప్పలు చెప్పడం సిగ్గుచేటన్నారు. మెస్ చార్జీలు, ఉద్యోగులకువేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేలమంది విద్యార్థులు ఆగం అయ్యారు. 49మంది విద్యార్థులను కాంగ్రెస్ సర్కారు పొట్టనపెట్టుకుందన్నారు.

**సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ...**

సిద్ధిపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 174మంది లబ్దిదారులకు గురువారం క్యాంపుకార్యాలయంలో సిఎం సహాయనిధి చెక్కులను మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అందజేశారు. అలాగే నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన బాలాగోని భూమయ్య విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా విద్యుత్‌శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును బాధిత కుటుంబీకులకు అందించారు.

**యువ కానిస్టేబుళ్ల మృతి తీవ్రంగా కలిచివేసింది..**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువ కానిస్టేబుళ్ళ మృతి కలిచివేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం పెద్దకోడూరులో పరంధాములు, గాడిచెర్లపల్లిలో వెంకటేశ్వర్ల కుటుంబీకులను ఆయన పరామర్శించి ఓదార్చారు. మృతిచెందిన కానిస్టేబుళ్ల కుటుంబాలకు అన్నివిధాలుగా అదుకుంటాం..అండగా ఉంటామన్నారు. ప్రజారక్షణలో ఉండే కానిస్టేబుల్స్ ప్రయాణజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నిందితులకు ఎస్ఐ కౌన్సిలింగ్




బెయిల్‌పై ఉన్న నిందితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి

**నిజాంపేట్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** 35 కేసులలో జైలుశిక్ష అనుభవిస్తూ బెయిల్‌పై ఉన్న నిందితులకు గురువారం ఎస్ఐ వెంకట్‌రెడ్డి కౌన్సిలింగ్ చేశారు. మండల పరిధిలోని వాసర్ బిబియా నాయక్ తండాకు చెందిన జాదవ్ జయరాం, బలరాం, పుండ్లిక్, రాథోడ్ నగేష్‌లను పోలీసు ఠాణాకు పిలిపించి ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకముందు మంచిగా ఉండాలని, నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. మరోమారు నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. నేరాలు చేసి జైలుపాలయితే కుటుంబాలు రోడ్డు పాలవుతాయని ఎస్ఐ సూచించారు. సత్‌ప్రవర్తనతో నడచుకోవాలని నిందితులకు ఎస్ఐ వెంకట్‌రెడ్డి హితబోధ చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### తహసీల్దార్ రజిని కుమారి

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబరు 12, ప్రభాతవార్త:** విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు వారి మానసిక ఉల్లాసానికి చాలా దోహదపడతాయని రామాయంపేట తహసీల్దార్ రజిని కుమారి అన్నారు. గురువారం రామాయంపేట మున్సిపాలిటీలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడోత్సవాల ముగింపు సభలో వివిధ క్రీడాపోటీలలో గెలిచిన విద్యార్థినీవిద్యార్థులకు స్థానిక మున్సిపల్ కమీషనర్ దేవేందర్, ఎంఈవో అయిత శ్రీనివాస్, ఎస్ఐ బాలరాజ్‌గౌడ్, మున్సిపల్ స్థాయి అధికారులు, పిఈటిలు, ఇతర అధికారులతో కలిసి బహుమతులు అందజేశారు. గత మూడురోజులుగా నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్, యోగ, అథ్లటిక్స్ విభాగాలలో విజేతలకు 132 బహుమతులను అందజేశారు. ఇందులో పట్టణ విజేతలకు జిల్లాస్థాయి సిఎం కప్ క్రీడాపోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

## బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

**రామాయంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు సంబంధించి పి.సౌమ్య నవీన్‌లకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థికసాయం అందజేసినట్లు వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో 46వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినట్లు తెలిపారు. పేదప్రజల అభ్యున్నతికోసమే కాంగ్రెస్‌సర్కార్ పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## గురుకుల పాఠశాల, కళాశాలలో ప్యానల్ ఇన్‌స్పెక్షన్



గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం ఎంఈవో అయిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్యానల్ ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది. మెదక్ జిల్లా డిఈవో రాధాకిషన్ ఆదేశానుసారం ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతిగదిలో పార్టీపథకాలను పరిశీలించి, బోధనా తీరుతెన్నులను సిసిఈ విధానాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా అందుకు తగుసూచనలు కూడా చేయడం జరిగిందన్నారు. ఎఫ్ఏ 1, ఎఫ్ఏ 2కు సంబంధించిన మార్కులు మరియు ఎస్ఏ 1కు సంబంధించిన సమాధానపత్రాలను పరిశీలించి, వాటిని నివేదించినట్లు పేర్కొన్నారు. ప్యానల్ సభ్యులు హేమలత, రాజశ్రీ, నరసింహ, రమేష్, ఆశయ్య, గోపాల్, సుదర్శన్, వెంకటస్వామి తదితరులు పర్యవేక్షించగా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వైస్‌ప్రిన్సిపాల్ సరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన సిఎం కప్ క్రీడలు

**వెల్దుర్తి, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, తెలంగాణ క్రీడాప్రాధికారసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎం కప్-2024 మండలస్థాయి క్రీడలు గురువారంతో ముగిసాయి. ముగింపు సమావేశానికి మాసాయిపేట మండల తహసీల్దార్ జ్ఞానజ్యోతి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను ప్రధానం చేశారు. కొత్తగా ఏర్పడిన మాసాయిపేట మండలకేంద్రంలో మండలస్థాయి క్రీడలు అద్భుతంగా నిర్వహించారని, మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలకు మాసాయిపేట వేదిక కావాలని అన్నారు. మాసాయిపేట మండల ఇన్‌చార్జి అభివృద్ధి అధికారి ఉమాదేవి అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. మండలస్థాయి క్రీడల్లో కబడ్డీ పురుషుల విభాగంలో రామంతాపూర్ గ్రామజట్టు ప్రథమ స్థానంలో నిలువగా, అచ్చంపేట గ్రామజట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. ఖోఖో పురుషుల విభాగంలో రామంతాపూర్ తండా జట్టు ప్రథమస్థానంలో నిలువగా, మాసాయిపేట గ్రామజట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. వాలీబాల్ విభాగంలో రామాంతాపూర్ తండాజట్టు ప్రథమస్థానంలో నిలువగా, రామాంతాపూర్ గ్రామజట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. మహిళలవిభాగంలో కబడ్డీ, ఖోఖోలో మాసాయిపేటజట్టు ప్రథమస్థానంలో నిలిచింది. రామాంతాపూర్, నాగసాన్‌పల్లిజట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. సమావేశంలో మాసాయిపేట మండల విద్యాధికారి లీలావతి, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**రామాయంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గురువారం శాఖ ఆధ్వర్యంలో నగర వన యోజన పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్క్ నిర్మాణానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషిచేయాలని ఆయన అన్నారు. అర్బన్‌పార్క్ నిర్మాణపనులు గురించి అధికారులతో అక్కడే మాట్లాడారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి, రామాయంపేట ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్, మెదక్‌కు చెందిన సుభాష్‌చంద్రబోస్, మేడి గణేష్, భరత్‌రామ్, తాజా మాజీ ఎంపీటీసీ నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, ఎనిశెట్టి అశోక్ గుప్తా, కుమార్ సాగర్, చింతల స్వామి, డాక్టర్ స్వామి, హనుమంతరావు, రామ్‌రెడ్డి, బన్సీ నాయక్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అర్బన్ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు పుష్పబాయి కుమారుడు నాగేందర్ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, సతీమణి మహారెడ్డి జయశ్రీ రెడ్డితో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, మాజీ సర్పంచ్‌లు శివాజీరావుపాటిల్, నాగప్పపాటిల్, పండరి, సుధాకర్, నర్సింలు, శివ శరణప్ప, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు, సిద్ధన్న, శివశంకర్, చంద్రకాంత్, మన్నన్, అశోక్‌రెడ్డి, ప్రహల్లాద్, గులాం, అనిల్, విఠల్, సమీ, సంతోష్ తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి స్వచ్ఛందసంస్థల సహకారం

### -మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛందసంస్థల సేవలు, సహకారం అభినందనీయమని మాజీమంత్రి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ అన్నారు. గురువారం కోహీర్ మండల పరిధిలోని పిచరాగడి తండా, మాచిరెడ్డిపల్లి, సజ్జాపూర్ గ్రామాల్లో పారిశ్రామికవేత్త కె.ప్రసాద్‌రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవాకార్యక్రమాల్లో భాగంగా 80మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కొత్తూర్(డి) గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీవ్యవస్థ నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీమంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ టిఎస్ ఐడిసి చైర్మన్ తన్వీర్ అహ్మద్, నాయకులు ముల్తాని, హుగ్గెల్లి రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్, మాజీ వైస్ ఎంపిపి షకీర్ అలీ, షౌకత్, దుర్గాప్రసాద్ జ్ఞానరత్నం, అన్సన్ జావీద్, వీరారెడ్డి, ముజమిల్, ఫయాజ్, మురజల్ వినోద్, అడవిరెడ్డి, జగదీష్‌స్వామి, సురేష్, సుధాకర్, నయిమ్, గౌసోద్దీన్, యోయిజ్, నర్సింలు, ప్రభు, దేవప్పరియా తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**హుస్నాబాద్‌రూరల్,డిసెంబరు12,ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లసర్వేను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీసభ్యుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం 4542 దరఖాస్తులు వచ్చాయని అందులో అర్హులను గుర్తించేందుకు నిర్వహించే సర్వేలో 26మంది అధికారులు పాల్గొంటున్నారన్నారు. వార్డు ఆఫీసర్లు అందరూ ఇళ్ళులేని పేదలను గుర్తించి వారికి ఇండ్లు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని, బోజు రమాదేవిరవిందర్, స్వర్ణలత, భాగ్యరెడ్డి, లావణ్య, పద్మ, వేణు, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, రాజు, బొల్లి కల్పనశ్రీనివాస్, సరోజన, రత్నమాల, రాజు, రమేష్, వాల సుప్రజనవీన్‌రావు, హరీష్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**కంటి వైద్యశిబిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్...**

పట్టణంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గురువారం పట్టణకేంద్రంలో సిద్ధిపేట మమత కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ ఇలాంటి క్యాంపులు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు.

## అభ్యంతరాలుంటే తెలపండి



మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంపిడివో దామోదర్

**చిన్నశంకరంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు ఎంపిడివో దామోదర్ తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలోని ఎంపిడివో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 264పోలింగ్ బూత్‌లను గుర్తించామని, వీటిపై ఎవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 15వరకు తెలపాలని ఆయన కోరారు. 17వ తేదిన చివరి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. పోలింగ్ బూత్‌ల వివరాలను సైతం కార్యాలయంలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎంపీవో గిరాజారాణి, రాజిరెడ్డి, యాదగిరి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి



సిడిపివో స్వరూపారాణికి వినతిపత్రం అందజేస్తున్న బాలమణి

**రామాయంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్‌చేశారు. రామాయంపేట మండలకేంద్రంలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులసమస్యలు పరిష్కరించాలని సిడిపివో స్వరూపరాణికి వినతిపత్రం సమర్పించారు.

అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమానికి వెళ్ళకుండా సిడిపిఓ ప్రాజెక్టు సమావేశం నిర్వహిం చారని ఆరోపించారు. పదవి విరమణపొందిన అంగన్వాడి ఉద్యోగులకు బెనిఫిట్స్ మంజూరు చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు కనీసం వేతనం అమలుచేసి, వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. ఉద్యోగస్థులకు రావలసిన పెండింగ్ బిల్లులు, ఇంటి అద్దెలు, టిఏ, డిఏలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అక్రమ గంజాయి రవాణాకేసులో నిందితుడు అరెస్ట్

**రామాయంపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:** అక్రమగంజాయి రవాణాకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు. గురువారం నాడు రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహంచారు. అక్టోబర్ 19వ తేదిన 44వ జాతీయ రహదారి రామాయంపేట బైపాస్ రోడ్‌లో ఒక కారు ప్రమాదానికి గురై అందులోని వ్యక్తులు పారిపోయారు. పోలీసులు కారును తనిఖీ చేయగా అందులో సుమారు 90కిలోల రెండు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. దీంతో కేసు నమదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు డిమాండుకు తరలించారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు మరో ఇద్దరు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సిఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు. ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన, సేవించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి విక్రయించినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.